నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం
22 అక్టోబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి









- అందరికీ ఇల్లు నినాదాన్ని నిజం చేద్దాం
- పక్కా ప్రణాళికతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం చేపడుదాం
- కేంద్రమంత్రి పెమ్మసాని పిలుపు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** అందరికీ ఇళ్ళు అనేది కేవలం నినాదంగానే ఉండిపోకుండా నిజం చేసేలా విజనరీ లీడర్లు దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రణాళికలు రూపొందిస్తున్నారని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా, పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం గుంటూరులో వెల్కమ్ హోటల్ లో జరిగిన ప్రధాన మంత్రి అవాస్ యోజన గ్రామీణ్, ఏడబ్ల్యుఏఏఎస్ (ఆవాస్) ప్లస్ 2024 యాప్ పై జరిగిన రీజనల్ లెవల్ వర్క్ షాపు, కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర గృహనిర్మాణం, సమచార, పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ సెక్రటరీ శైలేష్ కుమార్ సింగ్, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ చైర్మన్ తాతయ్య, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ రాజా బాబు, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, కేంద్ర గ్రామీణాభివృద్ది మంత్రిత్వశాఖ డిప్యూటీ డైరక్టర్ గవా ప్రసాద్, జార్ఖండ్ ఆర్డీపీ శ్రీనివాసన్, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ కుమార్ తో కలసి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా, పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేకుండా ఎవరు ఉండేందుకు వీలు లేదని ఆ క్రమంలో ప్రధాన మంత్రి అవాస్ యోజన గ్రామీణ పథకం ద్వారా గృహ నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో అస్సాం రాష్ట్రంలో కూడ పర్యటించినప్పుడు అక్కడ షేరింగ్ విధానంలో రెండు లక్షల రూపాయిలు యూనిట్ కాస్ట్ తో గృహ నిర్మాణాలు చక్కగా జరిగాయని వివరించారు. అవాస్ యోజన యాప్ గేమ్ చేంజర్ లాంటిదని, ముఖ గుర్తింపు టెక్నాలజీ తో గృహ నిర్మాణ పథకం మిస్ యూజ్ కాకుండా కట్టడి చేయవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు 29 లక్షల ఇళ్ళ నిర్మాణం ఇంకను పూర్తి కావల్సి ఉందని తెలిపారు. వీటిని 31 డిసెంబరు 2024 నాటికి పూర్తి చేయాల్సి ఉందన్నారు. భారత ప్రధాని మోదీ గారు సకాలంలో ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించటమే సుపరిపాలన అని తెలిపారన్నారు. 2024-25 సంవత్సరానికి 38 లక్షల గృహాలు దేశంలోని 17 రాష్ట్రాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కోవలో మూడు, నాలుగు రాష్ట్రాల్లో ఫాస్ట్ ట్రాక్ మీద నిర్మాణాలు జరగాల్సి ఉందని తెలిపారు. ప్రధాన మంత్రి జన్ మన్ స్కీం క్రింద వనరలబుల్ గ్రూప్ లకు 3.27 లక్షల గృహాలను మంజూరు చేయటం జరిగిందని, 42 వేల గృహాలు ఇప్పటికే పూర్తి చేయటం జరిగిందన్నారు. సమాజంలో పౌరులు గౌరవంగా బ్రతకటానికి ఇది ఎంతో దోహద పడుతుందన్నారు. రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార మరియు పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి స్వంత ఇల్లు నిర్మించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గృహనిర్మాణాలకు

మిగతా 3లో..

## మహిళలకు దీపావళి కానుక



- ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి శ్రీకారం
- ఈ నెల 31వ తేదీ నుంచి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు
- ఏడాదికి రూ.2,684 కోట్లు ఖర్చుతో ఉచిత సిలిండర్ల పథకానికి సీఎం చంద్రబాబు ఆమోదం
- మహిళా సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- దీపం పథకం గొప్ప ముందడుగు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రాష్ట్రంలో మహిళలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీపావళి కానుక ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మరో సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే 5 సంతకాలతో మేనిఫెస్టో హామీలను, అన్న క్యాంటీన్ ల వంటి కార్యక్రమాలను అమల్లోకి తెచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాల అమలు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా ఈ నెల 31వ తేదీ నుంచి దీపావళి సందర్భంగా దీపం పథకాన్ని మహిళలకు అందించనుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఏడాదికి ఉచితంగా ఇస్తామని నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న

మిగతా 3లో..

## మన మంగళగిరిలో మన లోకేష్... మార్పు చూపించాడు..

... 3లో..



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ.



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** తీవ్ర అనారోగ్యానికి గురై. వివిధ ప్రైవేట్ ఆసుపత్రి. లలో వైద్య సేవలు పొంది ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంత గానో ఉపయోగపడుతుందని దుగ్గిరాల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను టిడిపి నాయకులు సోమవారం బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేశారు .దుగ్గిరాల గ్రామం రైలు పేటకు చెందిన జంపాల ఉమామహేశ్వరరావు కు1,50,000, గొడవర్రు గ్రామానికి చెందిన విశ్వనాధపల్లి దివ్య కు 75,000 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దు గ్గిరాల దేశం పార్టీమండల అధ్యక్షురాలు కే. సంనేని శ్రీ అనిత, సీనియర్ నాయకులు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, ఎంపీటీసీ విశ్వనాథపల్లి శివకుమార్ ,సర్పంచ్ విశ్వనాథపల్లి ఉమాదేవి ,వల్లూరు నరసింహారావు ,దేవరపల్లి చంటి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లబోదిబోమంటున్నా మద్యం షాపుల యజమానులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ ..**దుగ్గిరాల మండల పరిధిలో లాటరీ ద్వారా మద్యం షాపులను దక్కించుకున్న యజమానులు లబోదిబోమం టున్నారు. మండలంలో మూడు షాపులు ప్రక్క రాష్ట్రాల్లోని వాళ్ళు దక్కించుకోవడంతో అసలు సమస్య మొదలైంది. గ్రామాల్లోని వ్యక్తులకు వాటాలు కేటాయించితేనే వ్యాపార లావాదే.వీలు జరుపుకోవచ్చు న.నీ మద్యం షాపు. లు దక్కించుకున్న యజమానులకు. లోకల్ నాయకులు హుకుం జారీ చేయడంతో డ్యామిట్ కథ అడ్డం తిరిగినట్లు. అయ్యింది. లోకల్ నాన్ లోకల్.తేడా లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా. లాటరీ ద్వారా షాపులను కేటాయించిగా దీనికి భిన్నంగా షాపులు దక్కించుకున్న యజమానులు వ్యాపారాన్ని కొనసాగించడంలో చిక్కులు మొదలైనట్లు తెలుస్తుంది. ప్రతి గ్రామంలో కూడా ఇదే తంతు గా లోకల్. నాన్ లోకల్ పేరిట నాయకులు రోడ్లపైకి వచ్చి మాకు వాటా ఇవ్వాలని బేరసారాలు అడిగితే మద్యం వ్యాపారాలు చేయలేరనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. గ్రామంలో లోకల్ నాయకుల కు షాపులు రాలేదని తెలిసిన ప్పటికీ దుగ్గిరాల మండల గ్రామాల్లో దేశం పార్టీ నాయకులు పెద్ద నాయకుల ద్వారా సంభాషిస్తున్నారని, మేము ఏ విధంగా వ్యాపారం నిర్వహిస్తామనే. వాదన బలంగా విన వస్తుంది .షాపులు పొందినప్పటికీ గతంలో లోకల్ నాన్ లోకల్ సమస్య లేదని ప్రస్తుతం నాయకులు వాటాలు ఇవ్వాలంటూ రోడ్డుపైకి రావడం విడ్డూరమని ,దీనిపై తక్షణమే ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని లాటరీ ద్వారా హక్కులు పొందిన యజమానులు వ్యాపారాలు జరుపుకునే విధంగా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందంటున్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని సంరక్షించండి

**పెదకాకాని మేజర్ :** న్యూస్ మండల కేంద్రమైన పెదకాకాని సెంటర్లో గల గ్రామపంచాయతీ లైబ్రరీ స్థలాన్ని ఆక్రమణచార్ నుండి విడిపించి సంరక్షించాలని పెదకాకాని గ్రామానికి చెందిన పెండ్యాల సురేష్ సోమవారం జరిగిన గ్రీవెన్స్ సెల్లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు సర్వేనెంబర్ 557 లో సుమారు 25 సెంట్లు ప్రభుత్వ భూమిలో గత కొన్ని దశాబ్దాలుగా లైబ్రరీ ఉండేదని కొంతమంది ఆక్రమణదారులు ఇటీవల తప్పుడు సర్వే నెంబర్లతో భవాని మహిళా ట్రస్ట్ పేరుతో ఆక్రమించుకొని రేకుల షెడ్డు నిర్మించారని దానిని వారి చేర నుండి విడిపించి ప్రభుత్వ అవసరాల నిమిత్తం ప్రజల సౌకర్యార్థం లైబ్రరీ నిర్మించాలని ఆయన ఫిర్యాదు లో కోరారు

## చట్టపరంగా ఫిర్యాదులను పరిష్కరించాలి



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంను గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గుంటూరు అడ్మిన్ అడిషనల్ ఎస్పీ రమణమూర్తి, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ సుబ్బారావు , ట్రాఫిక్ డిఎస్పి రమేష్ స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమునకు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి వచ్చిన ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను సానుకూలంగా విని వారి యొక్క సమస్యలను సత్వరమే పరిష్కరించవలసినదిగా గుంటూరు జిల్లాలోని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన, మరియు చీటింగ్ కేసులు తదితర విషయాలపై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి చట్ట ప్రకారం పరిష్కరించవలసినదిగా అధికారులను అడ్మిన్ అడిషనల్ ఎస్పి జీవీ రమణమూర్తి, ట్రాఫిక్ డిఎస్పి రమేష్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి సుబ్బారావులు కోరారు.

# ఘనంగా ప్రారంభమైన కాశ్మీరీ యువ సమ్మేళనం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో భారత ప్రభుత్వము, కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడా మంత్రిత్వ శాఖ,గుంటూరు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం నుంచి 6 రోజుల పాటు నందు జరుగు 4వ కాశ్మీర్ యూత్ ఎక్స్చేంజ్ కార్యక్రమం డా. వేణుగోపాలరెడ్డి సెమినార్ హాల్ లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం లో కాశ్మీర్ లోని 6 జిల్లాలైన పుల్వామా, బుడ్గామ్, శ్రీనగర్, కుప్వారా, బారాముల్లా, అనంతనాగ్ నుంచి మొత్తం 132 మంది యువతి యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ ప్రసాద్ దాస్ మాట్లాడుతూ దేశ వ్యాప్తముగా ఎన్నిక చేయబడిన నెహ్రూ యువకేంద్రాలలో గత మూడు సంవత్సరాలుగా జరుగుతుందన్నారు. కాశ్మీరీ యువ సమ్మేళనం కార్యక్రమం నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, కాశ్మీర్ యువకులలో జాతీయ ఐక్యత, సమగ్రతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నదన్నారు. అలాగే కాశ్మీరీ యువతకు ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు సహా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి యువ సమ్మేళనంలో వివరిస్తారని అన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే. గంగాధర రావు మాట్లాడుతూ మన దేశం లో యువత ఎక్కువగా ఉన్నారని, జాతీయ ఐక్యత, సమగ్రత, శాంతి ప్రతిపాదకులుగా యువతి యువకులు వ్యవహరించేలా అవగాహన కల్పించడం, అలాగే దేశంలోని సాంస్కృతిక, పారిశ్రామిక, చారిత్రక, పర్యాటక విద్యాపరమైన ప్రముఖ ప్రదేశాలను సందర్శించేందుకు అవకాశం యువ సమ్మేళనం వలన కలుగుతుందని అన్నారు. గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి




మాట్లాడుతూ వివిధ అంశాలపై కార్యశాలలు అలాగే రెండు రోజుల క్షేత్ర స్థాయి సందర్శనలతో కార్యక్రమం జరగనుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి ప్రతి శాఖ సహకారంతో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ ప్రొఫెసర్ కె. రత్న షీలా మణి, , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహ చలం, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ దివ్యతేజో మూర్తి, ఓ ఎస్ డి ప్రొఫెసర్ ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవి కుమార్, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. వి. విజయ లక్ష్మి, నెహ్రూ యువ కేంద్ర వైజాగ్ జిల్లా యువ అధికారి జి. మహేశ్వరరావు గౌరవ అతిధులగా హాజరై ప్రసంగించారు. కామన్ మాన్ సురేష్ గుప్త ప్లాస్టిక్ వినియోగంపై నియంత్రణ గురించి వివరించారు. ఈ సందర్భంగా సి బి సి, డి ఆర్ డి ఏ, మెప్మా డిపార్ట్మెంట్ తరుపున స్టాల్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో కాశ్మీరీ యువత సాంస్కృతిక ప్రదర్శనతో సందడి చేశారు.

# భారీ చోరీ కేసుల ఇద్దరూ నిందితులు అరెస్ట్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఇంటి యాజమాని నమ్మకంగా ఇంటి బాధ్యతలు అప్పగిస్తే, గుట్టుచప్పుడు కాకుండా 37 లక్షలు రూపాయలను దొంగిలించి యాజమానికి శఠాగోపం పెట్టిన పని మనిషిని మంగళగిరి రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో 11.9 లక్షల నగదు, 300 గ్రాముల బంగారం, రెండు సెల్ ఫోన్లు, 1 బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం మంగళగిరి రూరల్ సిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ వివరాలను వెల్లడించారు. ఈ నెల 15వ తేదిన మంగళగిరి మండలం ఆత్మకూరు మిడ్ వ్యాలీ సీటీ లొని తన ఫ్లాట్ లో చోరీ జరిగినట్లు ఓ వైద్యుడు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసిన, మంగళగిరి రూరల్ సిఐ వై శ్రీనివాసరావు, ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు క్లూస్ టీం, సాంకేతిక పరిజ్ఞానము వినియోగించిన కేసు లో నిందితులను గుర్తించారు. విజయవాడ జక్కంపూడి వైఎస్సార్ కాలనీకి చెందిన చెంగపు వెంకటరమణ ఆదే అపార్టు మెంట్ లో ఉంటూ చోరీ జరిగిన ఫ్లాట్ లో పని మనిషి గా పనిచేస్తుంది. మే నెలలో పని లో చేరిన అమె యాజమాని కి అనుమనం రాకుండా ఇంట్లో ఉన్న నగదును విడతల వారిగా తస్కరించినట్లుగా మురళీకృష్ణ తెలిపారు. ఈ నేపథ్యంలో బంగారు నెక్లెస్ మాయం కావటంతో అనుమానం వచ్చిన వైద్యుడు ఇంట్లో డబ్బును లెక్కంచుకోగా భారీ మొత్తంలో చోరీ జరిగినట్లుగా గుర్తించి మంగళగిరి రూరల్ పోలీసులను అశ్రయించగా, విచారణలో కేసు చిక్కు ముడి విడిందని డిఎస్పీ తెలిపారు. వెంకట రమణ చోరీ చేసిన నగదుతో తన బంధువు అయిన విజయవాడ జక్కంపూడి వైఎస్సార్ కాలనీకి చెందిన వేముల వెంకన్న పేరుతో సుమారు 300 గ్రాముల బంగారు వస్తువులను కొనుగోలు చేయించింది. చోరీ చేసిన సోత్తుతో వెంకన్న, 2 లక్షల విలువ చేసే 2 సెల్ ఫోన్లు, 2 లక్షల విలువ చేసే ద్వీచక్ర వాహనం కోనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది అన్నారు. చెంగపు వెంకట రమణ, వేముల వెంకన్న లను సోమవారం ఆరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. విలేకరుల సమావేశంలో హెడ్ కానిస్టేబులు దొప్పలపూడి శ్యాం, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## అభాగ్యుల మధ్య పుట్టినరోజు జరుపుకున్న బుడతడు



**పొన్నూరు మేజర్ న్యూస్:** పుట్టినరోజు వచ్చిందంటే అమ్మనాన్నలతో ఏం కొనిపించుకోవాలి, ఏం గిఫ్ట్ అడగాలి, వేడుకలు ఎక్కడ జరగాలి, ఎంత మందిని ఫ్రెండ్స్ ను పిలవాలి,వాళ్ళకు ఎటువంటి కేక్స్, చాక్లెట్స్, ట్రీట్ ఇవ్వాలి అన్న ప్రణాళికలలో పిల్లలు ఉండటం సహజం, సర్వసాధారణం కూడా... అయితే ఇక్కడ ఒక బుడ్డోడు మాత్రం అమ్మ - నాన్నతో ఈ పుట్టినరోజు నాడు మాత్రం నేను ఒక కోరిక కోరతాను... మీరు మాత్రం కాదని అనకూడదు అని తన తల్లిదండ్రుల వద్ద మాట తీసుకున్నాడు. కొడుకు మీద ప్రేమ ఉన్న ఆ తల్లిదండ్రులు మమకారంతో సరే అన్నారు. తీరా.. ఆ బుడ్డోడి పుట్టిన రోజున అతను కోరిన కోరిక చూసి తన తల్లిదండ్రులే కాదు ఆ గ్రామం మొత్తం విస్తుపోయింది. ఇంత చిన్న మనస్సుకు ఇప్పుడే ఇంత పెద్ద ఆలోచన ఏంటి అనుకుంటూ ముక్కున వేలేసుకున్నారు.
గుంటూరు జిల్లా పొన్నూరు మండలం బ్రాహ్మణకోడూరు గ్రామానికి చెందిన కోర్నేపాటి శేషు విజేతల దంపతులు ఇష్ట పడి ప్రేమ వివాహం చేసుకున్నారు వారి ప్రేమకు ప్రతి ప్రతీకగా ముగ్గురు ఆడపిల్లలు జన్మనిచ్చారు... ఐతే మా ఇంటికి ఒక వారసుడు ఉండాలన్న ఉద్దేశ్యంతో వారు మగ పిల్లోడు కోసం ఎదురు చూశారు. వారి అసలు ఫలించాయి 2018లో ఒక బుడ్డోడు వారికి జన్మించాడు. అతనిని అల్లారు ముద్దుగా చూసుకుకుంటున్నారు. ఆ బిడ్డ ప్రతి పుట్టిన రోజును ప్రతి ఏడాది పండగ మాదిరి ఆ తల్లి దండ్రులు, వారికి జన్మించిన ముగ్గురు ఆడపిల్లలు పండగ మాదిరి నిర్వహిస్తున్నారు. ఐతే... మన ఈ బుడ్డోడి 7 పుట్టిన రోజు మాత్రం... అమ్మా నాన్నా నా ఈ పుట్టినరోజు నాకు ఏం వద్దు కానీ... రోడ్డు మీద చాలా మంది అన్నం లేకుండా ఉంటారు అంట కదా... వాళ్ళకు అన్నం పెడదాం అని అన్నాడు మన హీరో... దీంతో తల్లి దండ్రులు ఉబ్బితబ్బిపోయి వాడి కోరిక తీర్చారు. బ్రాహ్మణకోడూరు గ్రామంలోనే కాకుండా పొన్నూరు పట్టణంలో అనాథలకు అభాగ్యులకు తన తల్లి దండ్రులు ఆ బుడతడుతో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఆ బుడ్డోడినీ అందరూ శతమానం భవతి అంటూ దీవించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు మట్లపూడి విజయ్ కుమార్, వరప్రసాద్, షేక్ బషీర్ బాబు, ఐ న్యూస్ షేక్ సుభాని, దోనేపూడి రాకేష్ లు పాల్గొన్నారు..

## విజ్ఞాన్‌లో ఘనంగా ప్రారంభమైన కబడ్డీ పోటీలు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల కబడ్డీ టోర్నమెంట్ విజ్ఞాన్ డిగ్రీ కాలేజ్, పలకలూరు నందు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ డిగ్రీ కళాశాల నుంచి 18 కబడ్డీ టీములు పాల్గొన్నాయి. ఈ పోటీలను విజ్ఞాన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి అనురాధ, విజ్ఞాన్ నిరుల ప్రిన్సిపాల్ పి రాధిక, యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ పి పి ఎస్ పాల్ కుమార్ నాగార్జున యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాతూరి శ్రీనివాస్, నాగార్జున యూనివర్సిటీ టీం సెలక్షన్ కమిటీ మెంబర్స్ గణేష్, ప్రేమ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి అనురాధ మాట్లాడుతూ...విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా చాలా అవసరం అని తెలియజేశారు. నిరుల ప్రిన్సిపాల్ పాతూరి రాధిక మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఒత్తిడి గురికాకుండా ఉంటారని తెలియజేశారు. పిపిఎస్ పాల్ కుమార్ గారు మాట్లాడుతూ సౌజోన్లో గెలిచినటువంటి టీమ్స్ కి యూనివర్సిటీలో నగదు ప్రోత్సాహంతో పాటు మార్కులను కూడా ఇస్తామన్నారు. ఈ పోటీలను సెక్రటరీ ప్రతాప్, హరికృష్ణ ఆర్గనైజింగ్ చేశారు.



# మన మంగళగిరిలో మన లోకేష్.. మార్పు చూపించాడు..

- పానకాల రాయుని సన్నిధిలో బిందె పానకం 30 రూపాయలు,
- మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో
- ఆదాయం పేరుతో భక్తులను దోచుకునే విధానంకు చెక్ పెట్టిన మంత్రి నారా లోకేష్



మంగళగిరి, మేజర్ న్యూస్: మన మంగళగిరి, మన లోకేష్ ట్యాగ్ ను మంత్రి నారా లోకేష్ సార్ధకం చేసుకునే పనిలో నిమగ్నమైయ్యాడు. మన మంగళగిరిలో మన లోకేష్ మార్పు చూపించాడని నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు. ఓడిన చోటే ఎమ్మెల్యే గా భారీ మోజార్టీతో గెలిచి మంత్రి గా పనిచేస్తున్న నారా లోకేష్ తొలిగా దక్షిణ భారత దేశంలోనే ప్రసిద్ధి గాంచిన మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎగువ సన్నిధిలో టెండర్ ముసుగులో నాసిరకం పానకం , భక్తుల నిలువుదోపిడికి ముగింపు పలికారు. మంగళగిరి అక్షయపాత్ర ( ఇస్కాన్ ) వారికి సోమవారం నుండి పానకాల రాయుని సన్నిధిలో పానకం తయారీ పంపిణీకి పూజలు నిర్వహించి మంగళగిరి ఆక్షయ పాత్ర ( ఇస్కాన్ ) ప్రతినిధి రఘునందనదాస ప్రారంభించారు. ఆధ్యాత్మిక భావన, లాభాపేక్ష లేకుండా , సేవా ధృక్పధ్ధంతో అక్షయ పాత్ర ఫౌండేషన్ (ఇస్కాన్) కు పానకం బాధ్యతలు మంత్రి నారా లోకేష్ అప్పగించటంపై కోట్లాది భక్తులు, నియోజకవర్గ ప్రజలు, నృసింహాని భక్తులు నారా లోకేష్ కు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటున్నారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వార నాణ్యమైన బిందె బెల్లం పానకం 30 రూపాయలు, పట్టిక బెల్లం పానకం 35 రూపాయలుగా ధర నిర్ణయించి భక్తులకు అందచేస్తున్నారు. గతంలో టెండర్ ముసుగులో నాణ్యత లేని నాసిరకం పానకం గతంలో 60, 70 రూపాయలు వసూళ్లు చేసేవారు. ఈవిధంగా భక్తుల దోపిడిని గుర్తించిన నారా లోకేష్ దేవస్థానంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవస్థాన అభివృద్ధి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అదిశగా అడుగులు వేస్తున్నారు. దేవాదాయ శాఖ అధికార యంత్రాంగం అటంకాలు పెట్టి సర్దుకునేలా చేస్తారో లేక సేవలు అందింపచేయనిస్తారో.... వేచి చూడాల్సిందే.

## విజయంతంగా మూడు వందల కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను పూర్తి చేసిన ఎన్ఆర్ఐ వైద్యులు

**మంగళగిరి మేజర్ న్యూస్:** రెండు తెలుగు రాష్ట్రాలలో అధికంగా మంగళగిరి ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయ్యాయని నెఫ్రాలజీ వైద్యులు డాక్టర్ వరప్రసాద్, యూరాలజీ వైద్యులు డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం వర ప్రసాద్ మాట్లాడుతూ రోగికి కిడ్నీ మార్పిడి అనేది ఒక అద్భుతమైన వైద్య పురోగతి , కొత్త జీవితాన్ని అందిస్తుందని అన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఈ శస్త్ర చికిత్సలు పేదలకు ఉచితంగానే అందిస్తున్నాం అన్నారు. ఇప్పటివరకు 302 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు పూర్తయ్యాయని, ఈ విజయం ఒక మైలురాయిగా గుర్తించబడుతుందని అన్నారు. దీనిలో భాగస్వామ్యులు ఐనా వైద్య బృందానికి, ఇతర ఆరోగ్య సిబ్బందిని హృదయపూర్వకంగా అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ లక్ష్మీ ,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్




శ్రీనివాసరావు ,ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రబోధ్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వేంకటేశ్వరరావు మరియు వివిధ విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి

(మొదటిపేజీ తరువాయి)

అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల సమీక్షలో సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గృహ నిర్మాణాన్ని ప్రాధన్యత రంగాల విధానాలుగా రూపొందించాలని సూచించారన్నారు. గతంలో ఎన్టీఆర్, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని టీడీపీ ప్రభుత్వం పేద ప్రజల గృహ నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి లక్షల ఇళ్ళు నిర్మించిందన్నారు. పేద ప్రజల మీద ప్రభుత్వానికి ఉన్న దృక్పధంతో 2014 -19 సంవత్సరంలో పేదల ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు అందించటంతో పాటు, ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రూ. 50,000 నుంచి రూ.1,00,000 అందించిందన్నారు. తరువాత వచ్చిన ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణాలకు ప్రభుత్వం ఇచ్చే మొత్తాన్ని రూ.2.5 లక్షల నుంచి రూ 1.8 లక్షలకు తగ్గించిందని మరియు ఎస్సీ, ఎస్టీ లకు ఇచ్చే మొత్తాలను రద్దు చేయటంతో రాష్ట్రంలో గృహనిర్మాణాల లక్ష్యాలు అధిగమించటంలో కొంత కుంటుపడటానికి కారణమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో “అందరికీ గృహాలు” అనే లక్ష్యాన్ని సాధించడానికి, భారత ప్రభుత్వం ఏప్రిల్ 2016 నుండి అమలులోకి వచ్చేలా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన -గ్రామిన్ (PMAY-G)ని ప్రారంభించిందన్నారు. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 1.0 2016-17 నుండి 2023-24 వరకు అమలు చేయబడిందని, దేశంలో 2.95 కోట్ల గృహాలను మంజూరు చేసిందని, ఇప్పటివరకు 2.66 కోట్ల గృహాలను పూర్తి చేసిందని, గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఇది ఒక విజయం అన్నారు. రాష్ట్రంలో పీఎంఏవై 1.0 గ్రామీణ్ లో 2.46 లక్షలు మాత్రమే మంజూరు చేయటం జరిగిందని, అర్బన్ లో 21 లక్షల గృహాలు మంజూరు చేయటం జరిగిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం నుండి 2028-29 వరకు 2.00 కోట్ల ఇళ్లను చేపట్టే “ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ - 2.0”కి 09 ఆగస్టు 2024న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత వహించిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. వీటికి 2024-25 నుండి 2028-29 వరకు రూ.3,06,137 కోట్లు లో కేంద్ర వాటా రూ.2,05,856 కోట్లు మరియు రాష్ట్రాల మ్యాచింగ్ వాటా రూ.1,00,281 కోట్లు అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై గ్రామీణ్ 2.0 గృహాలను మంజూరు చేయటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అర్హత కలిగిన కుటుంబాలను పూర్తి స్థాయిలో సర్వే చేసి గుర్తించేందుకు కట్టుబడి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పీఎంఏవై గ్రామీణ్ అర్హతకు విధించిన 10 పాయింట్లలో ముఖ్యంగా మూడు పాయింట్లను పున:పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. మూడు, నాలుగు చక్రాల మోటరు వాహనాలు వినియోగంను వివిధ అవసరాల నిమిత్తం పేద కుటుంబాలు సైతం వినియోగిస్తున్నారని, నాలుగు చక్రాల వాహనం జీవనాధారం, వాణిజ్య లైసెన్స్‌తో చిన్న వ్యాపారం కోసం కుటుంబాలు బ్యాంకర్ల నుంచి రుణాలు తీసుకొని కొనుగోలు చేస్తున్నారని వారికి మినహాయింపు ఇవ్వాలన్నారు. అదే విధంగా వ్యవసాయం యాంత్రీకరణ నేపథ్యంలో రైతులు వ్యవసాయ అవసరాల కోసం ట్రాక్టర్లు, ఇతర పరికరాలు బ్యాంకు రుణాల ద్వారా కొనుగోలు చేసి వాటి ద్వారా వచ్చే అద్దెల వలన జీవనో పాధి పోందుతున్నారని ఇటువంటి కుటుంబాలకు మినహాయింపు ఇవ్వాలన్నారు. చిరు రుణాల కోసం ఒక్కసారి చిన్న మొత్తంలో ఆదాయపు పన్ను చెల్లించే వారికి మినహాయింపు ఇచ్చే అంశంను పరిశీలించాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ కార్మికులు,ఇతర కార్మికులు, చేతివృత్తులవారు రోజుకు రూ. 600/- నుండి 1200/- వరకు రోజువారీ వేతనం పొందుతున్నందున ఆదాయ పరిమితిని కనీసం . రూ.25,000/-. పెంచాలని, పీఎంఏవై అర్బన్ 2.0 కింద కూడా భారత ప్రభుత్వం %జుజొ% హౌసింగ్ కోసం రూ.3.00 లక్షల వార్షిక ఆదాయ పరిమితిని అనుమతిస్తోందన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పీఎంఏవై గ్రామీణ 2.0 కింద యూనిట్ ధర రూ.1.20 లక్షలను కూడా పెంచలేదని, రాష్ట్రంలో పీఎంఏవై గ్రామీణ్ నిబంధనల ప్రకారం గృహాలను నిర్మించడానికి యూనిట్ ధర ఏమాత్రం సరిపోదన్నారు. రాష్ట్రంలోని చాలా జిల్లాలు నల్ల మట్టి నేలలు కలిగిన తీరప్రాంత జిల్లాలు కావటం వలన ఫౌండేషన్ మరియు స్లాబ్ ఫ్రేమ్డ్ స్ట్రక్చర్ సైక్లోన్ రెసిస్టెంట్ ఫీచర్‌తో ఇళ్లను నిర్మించాలంటే బేస్‌మెంట్‌కే దాదాపు రూ. లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు ఖర్చు అవుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో లబ్ధిదారులు సాదా ప్రాంతం నుండి సామగ్రిని రవాణా చేయడానికి అదనపు డబ్బును వెచ్చించాల్సి ఉంటుంది. ఆంధ్రరాష్ట్రంలో గృహ నిర్మాణాని ఉన్న ప్రత్యేక పరిస్థితుల వలన కేంద్ర ప్రభుత్వం గృహనిర్మాణాల యూనిట్ ధరను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.0.30 లక్షలు అందించటంతో పాటు రాయితీతో సిమెంట్ ,ఇనుము ఇతర నిర్మాణ సామగ్రిని అందిస్తుందని, 20 మెట్రిక్ టన్నులు ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తుందన్నారు. అదే విధంగా గత ప్రభుత్వంలో ఇళ్ళ నిర్మాణాలకు 150 నుంచి 300 ఎకరాల్లో లే అవుట్ల్ ఏర్పాటు చేశారని వీటిలో కనీస మౌలిక సౌకర్యాలైన రహదారులు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయలేదన్నారు. దీని వలన లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకోవటానికి అదనంగా ఆదాయం అవుతుందని అందువలన ముందుకు రావటం లేదన్నారు. హౌసింగ్ లే అవుట్లలో మౌలిక సౌకర్యాల కల్పనకు కేంద్రం ప్రత్యేకంగా నిధులు అందించే అంశంను పరిశీలించాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి 26లక్షలు ఇళ్ళు కేటాయించిందని, వాటిలోఇంతవరకూ 9లక్షలు గృహాలు పూర్తి అయ్యాయని, మరో 9లక్షలు ఇళ్ళు త్వరలో పూర్తిఅవుతాయని, మిగిలిన ఇళ్ళు పూర్తిచేయటాని కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ పేదవాడికి స్వంత ఇల్లు ఉండాలని కోరుకుంటారని, ప్రభుత్వం అర్హులు అయిన వారందరికీ ఇళ్ళు నిర్మిస్తుందనే నమ్మకాన్ని లబ్ధిదారులుకు కలిగించాలని సూచించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శైలేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ దేశంలోని అర్హులు అయి ఇళ్ళులేని పేదవారందరికీ ఇళ్ళు నిర్మించాలన్నది కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని, దేశవ్యాప్తంగా రెండుకోట్లు ఇళ్ళు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దేశవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న తీరును పరిశీలించి లబ్ధిదారులకు అనువుగా ఉండే విధంగా ఇళ్లనిర్మాణాలు జరగాలని సూచించారు. రాష్ట్ర గృహా నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ రాజాబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్నఇళ్లనిర్మాణ ప్రగతిని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ,ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ, .ఒరిస్సా, జారండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రతినిధులు, గృహనిర్మాణ శాఖ అధికారులు పాల్గోన్నారు.

## పేదల కోసం పోరాడిన అంబేడ్కర్ వారసుడు కొర్రపాటి చెన్నకేశవులు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** దళిత రత్న కొర్రపాటి చెన్నకేశవులు 8 వ వర్ధంతి సందర్భంగా పెదకాకాని లూథర్‌గిరి కాలనీలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి టిడిపి నేతలు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదల కోసం చెన్నకేశవులు పోరాటాలు మరువలేనివని జిల్లాలో ఆయన లేని లోటు ఎప్పటికీ తీరనిది అని తెలిపారు. మండల సీనియర్ నాయకులు లింగంగుంట సాల్మన్ రాజు మాట్లాడుతూ దళితులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలే కాక అగ్రవర్ణాలలోని పేదల కోసం కూడా చెన్నకేశవులు కృషి చేశారని అంబేద్కర్ వారసునిగా కొనియాడదగిన గొప్ప నాయకుడని అన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి యువత ఉపాధ్యక్షులు బెజ్జం గోపాలకృష్ణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి లింగంగుంట రామకృష్ణ,టిడిపి నాయకులు కొర్రపాటి సురేష్, లూథర్ గిరి తెలుగుదేశం పార్టీ నాయకులు కోలాటపు మాణిక్యరావు, బంగారు రాధ,లింగంగుంట అశోక్,దొడ్డా అజయ్,అనుమర్లపూడి రాజు,కర్రా ప్రదీప్,పోలంపల్లి రాజేంద్ర,అమిరె వందనం,వీర్నపు నాగేశ్వరరావు, నూతన్ తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## మహిళలకు దీపావళి కానుక

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తాము అధికారంలోకి వస్తే దీపం పథకం కింద ప్రతి మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా దీపం పథకాన్ని దీపావళి సందర్భంగా ప్రారంభించనున్నారు. మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీపావళి నుంచి సూపర్ సిక్స్ కార్యక్రమాల్లో భాగమైన దీపం పథకం అమలు గొప్ప ముందడుగు అని సిఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దీపం పథకంతో ఈ దీపావళి పండుగ ఇళ్లల్లో వెలుగులు తెస్తుందని సిఎం అన్నారు. ఈ కార్యక్రమంపై సోమవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్, ఆ శాఖ అధికారులు, చమురు సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత పెట్రోలియం కార్పొరేషన్, హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధులతో సియం సమీక్షించారు. దీపం పథకం అమలు, విధి విధానాలపై సమీక్ష జరిపారు. ఆర్థిక సమస్యలు ఉన్నా, పేదలకు మేలు చేసే సంక్షేమ పథకాలు విషయంలో ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 31 తేదీన దీపావళి పథకం ప్రారంభించాలని సిఎం నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికీ పారదర్శక విధానంలో ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుతుందని సిఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ కలిగి, అర్హతగల ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని వర్తింప చేయాలని అన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం అమలులో భాగంగా ప్రతి నాలుగు నెలల వ్యవధిలో ఎప్పుడైనా ఆయా లబ్దిదారు ఒక ఉచిత గ్యాస్ సిలిండర్ పొందే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం ఈనెల 24 నుండి బుకింగ్ చేసుకునే ఏర్పాట్లు చేయాలని ఈనెల 31వ తేదీ నుండి గ్యాస్ సిలిండర్ల పంపిణీని ప్రారంభించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్ తీసుకున్న లబ్దిదారులకు రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో గ్యాస్ సబ్సిడీని జమచేయాలని, ఆ విధంగా ప్రణాళిక సిద్దం చేయాలని సిఎం ఆదేశించారు. మహిళలకు ఇంటి ఖర్చులు తగ్గించాలనే ఆలోచనతో ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం తెచ్చామని, ఇప్పుడు మళ్లీ మూడు గ్యాస్ సిలిండర్ల ద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుందని సిఎం అన్నారు. వంట గ్యాస్ కోసం వెచ్చించే ఖర్చును గృహిణులు ఇతర అవసరాలకు వాడుకోవచ్చని సిఎం అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచడంలో ఇలాంటి పథకాలు దోహదం చేస్తాయని సిఎం అన్నారు. అందుకే ఆర్థిక కష్టాలు ఉన్నా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టామని సిఎం అన్నారు. అర్హత గల ఏ ఒక్క లబ్దిదారునికి ఈ పథకం రాలేదనే విమర్శ రాకుండా కట్టుదిట్టంగా కార్యక్రమాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తొలుత రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కార్యదర్శి వీరపాండ్యన్ ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి పవర్ పాంయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గ్యాస్ సిలిండర్ రిటైల్ మార్కెట్ ధర రూ.876 లు కాగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సిలిండర్ కు రూ.25ల సబ్సిడీ ఇస్తుండగా ప్రస్తుతం ప్రతి సిండర్ ధర రూ.851లుగా ఉందని వివరించారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వల్ల ప్రభుత్వంపై రూ.2 వేల 684 కోట్ల అదనపు భారం పడుతుందని, అదే ఐదేళ్ళకు కలిపి రూ.13వేల 423 కోట్ల అదనపు భారం పడుతుందని తెలిపారు.

## రామిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన గోపిరెడ్డి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** గోల్కొండ హెూటల్స్ అధినేత నడికట్టు రామిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నడికట్టు రామిరెడ్డి చేత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి కేక్ కట్ చేయించి తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు దొంతిరెడ్డి అప్పిరెడ్డి, కోటిరెడ్డి, దుగ్గెంపూడి వేమారెడ్డి, బాల హనుమంత రెడ్డి మరియు పలువురు వైయస్సార్సీపి నాయకులు పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏఓ శ్రీనివాసరెడ్డి




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి యన్. శ్రీనివాస రెడ్డి, తనిఖీ చేయటం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్ మరియు బిల్లు పుస్తకాలు పరిశీలించారు. ఎవరైనా ఎరువులు అధిక ధరలకు అమ్మినట్లయితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలియచేశారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి అని చెప్పారు. అలాగే రైతులకు ఎరువులు అమ్మిన వెంటనే ఈపాస్ తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు.

## క్రోసూరులో ప్రజా దర్బార్‌కు విశేష స్పందన





**పెద్దకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గంలోని కోసూరులో సోమవారం స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుండి భారీగా విశేష స్పందన లభించింది. ఈ ప్రజా దర్బార్‌కు భారీగా ప్రజలు తరలివచ్చి ఎమ్మెల్యేకు తమ సమస్యలను విన్నవించుకున్నారు. 200పైగా ప్రజా సమస్యల అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. ప్రజల సమస్యల పై స్పందిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలు సైతం పరిష్కారం అవుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**రెంటచింతల మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నియోజవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచన మేరకు రెంటచింతల గ్రామానికి చెందిన బోయిన లక్ష్మమ్మకు వైద్య ఖర్చుల కోసం రూ.76,572 మంజూరు అయింది. అందుకు సంబంధించిన చెక్కును స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాధితురాలికు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదల పాలిట సీఎం సహాయ నిధి ఆపద్బాంధవిలా ఆదుకుంటోందని అన్నారు. ప్రమాదాల్లో తీవ్ర గాయాలపాలైన వారు, ఆరోగ్యశ్రీ వర్తించని జబ్బులకు చికిత్స చేయించుకునే వారికి సీఎం రిలీఫ్ ఫండ్ సంజీవని అన్నారు. అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన తమ కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ కింద నిధులు మంజూరు చేయడం వల్ల కొంత ఊరట కలిగిందని, సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికి రుణపడి ఉంటామని లబ్ధిదారు లక్ష్మమ్మ తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ, ఓరుగంటి ఇన్నారెడ్డి,మూలి రాయుడు, మొండెద్దు శౌరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం





- అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యేలు చదలవాడ, ప్రత్తిపాటి
- పోలీసు అమరులకు నివాళి అర్పించిన పల్నాడు జిల్లా ఎస్పీ, కలెక్టర్

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని కోడెల శివప్రసాద్రావు స్టేడియంలో సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఏం యల్ సీ మర్రి రాజశేఖర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ సరిహద్దుల్లో సైనికులు మరియు దేశంలోని పోలీసుల నిరంతరం కృషి వల్లనే ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిదంగా పోలీసులు ప్రజలకు అండగా ఉంటు కొన్ని దురదృష్టకర సంఘటనలో సంఘవిద్రోహ శక్తులను అణిచివేసే క్రమంలో అసువులు బాసి వీరమరణం పొందరన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భవంతుణ్ణి కోరుకుంటున్నానని చెప్పారు. అమరులైన పోలిసుల త్యాగం వెలకట్టలేనిది వారి త్యాగస్పూర్తి భవితరాలకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వీర మరణం పొందిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్యేలు డాక్టర్ అరవిందబాబు, ప్రత్తిపాటి పుల్లారావులు ఘనంగా సన్మానించి జిల్లా పోలీస్ శాఖ తరపున జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గానోరే, నరసరావుపేట డిఎస్పీ కె. నాగేశ్వరావు, సబ్ డివిజన్లోని డిఎస్పీలు, సీఐలు, నరసరావుపేట వన్ టౌన్ సీఐ విజయ్ చరణ్, టు టౌన్ సీఐ హైమారావు, రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్ ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని ప్రజల అభివృద్దే టీడీపీ ధ్యేయం : కొమ్మాలపాటి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** అమరావతి రాజదానిలో గత వైకాపా ప్రభుత్వంలో ఆగిపోయినటువంటి పనులను సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. రాష్టంలో ఉన్నటువంటి ప్రజల యెక్క మనోభావాలను పరిగణలోకి తీసుకోని అమరావతి రాజధాన్ని దేశంలోనే ప్రధమ రాజదానిగా తీర్చిదిద్దాలని చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. దేశ-విదేశాల నుంచి పరిశ్రమలను తీసుకొచ్చి రాష్టంలో యువతకు ఉద్యోగ-ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.రాష్టంలోని పేద ప్రజలందరూ ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ ఫలాలు వినియోగించుకొాలని ఆయన అన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి ఈ కాలానికి అనుగుణంగా నూతన టెక్నోలాజిని వినియోగించి, ప్రతి సామాజిక వర్గానికి నెలకు కనీసం ముప్పై వేల రూపాయలు ఆర్థికవనరులను వినియోగించుకొని వారి యెక్క జీవనోపాధిని మెరుగుపర్చుకోవాలని ఏకైక లక్ష్యంతో పని చేస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీ రాజ్ వ్యవస్తను బలోపేతం చేయాలనీ గ్రామ సభలు నిర్వహించి షుమారు 3236 గ్రామాలలో మౌలిఖ వసతులను పరిగణలోకి తీసుకోని ఉపాధి హామీ పథకం ద్వార షుమారు 4500 కోట్ల రూపాయలకు పనులను గుర్తిచటం జరిగినది అని ఆయన అన్నారు. రాష్ట విద్య శాఖా మంత్రి వర్యులు నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువగళం పాద యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని పరిష్కరిస్తున్నారని ఆయన అన్నారు. నాణ్యమైన విద్యను పేద విద్యార్ధులకు అందించాలనే దృఢ సంకల్పంతో పని చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా బిసి విభాగం రాష్ట ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ మరియు తెలుగుదేశం పార్టీ సినియర్ నాయకులు సరిపూడినాగేశ్వరరావు, వడ్లమూడి వెంకటేశ్వరావు, పోన్నేకంటి రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు ఎవరైనా చిలకలూరిపేటలో అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు: ప్రత్తిపాటి





**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలో రేషన్ డీలర్లు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కొన్నిచోట్ల రేషన్ బియ్యానికి బదులు డబ్బులు ఇస్తున్నారని, రేషన్ ఇవ్వడం లేదని తన దృష్టికి వచ్చిందని అలాంటి వారిని సస్పెండ్ చేయడం కూడా జరుగుతుందన్నారు. నాదెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి అర్జీలు స్వీకరించారు. పలు గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ముందుగా నాదెండ్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.50 లక్షల వ్యయంతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన నియోజవర్గమంతా రేషన్ సరకులు సక్రమంగా అందించాలని అన్నారు. పప్పులు , నూనెలు సహా ఏవీ పక్కదారి పట్టకుండా సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత రేషన్ డీలర్లు, అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వంలో ప్రతివారం ప్రజాదర్బార్ నిర్వస్తున్నామని ఈ వారం గత ప్రభుత్వంలో చేసిన సర్వేలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయన్నారు. రైతులు తమకు రీసర్వే చేయించమని కోరుతున్నారని, 10, 20, 30, 40 సెంట్ల చొప్పున తగ్గాయని వారంతా తన దృష్టికి తీసుకొచ్చారు అని తెలిపారు. ఆ తప్పులు సరిచేయమని అధికారులను ఆదేశించామన్నారు. డ్వాక్రా గ్రూపుల్లో జరిగిన అవినీతిపైనా ఫిర్యాదులు అందాయన్నారు. అవన్నీ ఆడిట్ చేసి అవకతవకలు జరిగితే రికవరీ చేయమన్నట్లు చెప్పారు. రికవరీ చేయని వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. విద్యుత్, అభివృద్ధి, ఆర్థికపరమైన సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. ఆర్థిక వెసులుబాటు చూసుకొని అన్నీ పరిష్కరిస్తామన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు జనవరిలో అందజేస్తామన్నారు. అలానే ఆదాయం నష్టపోతున్నా చంద్రబాబు ఉచితంగా ఇసుక అందిస్తున్నారన్నారు. ఇకపై ఎక్కడ ఇసుక ఉన్నా నేరుగా ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలో తీసుకెళ్లవచ్చన్నారు. ఇసుక తరలింపుపై ఎలాంటి పరిమితులు లేవని, 30 టన్నులు తీసుకెళ్లినా 40 టన్నులు తీసుకెళ్లినా అడ్డుకోవద్దని చెప్పారని, వాహనం పరిమితి ఎంత ఉంటే అంత తీసుకెళ్లే విధంగా వెసులుబాటు కల్పించారన్నారు. అదేవిధంగా వైన్స్ దుకాణాలూ నిబంధనల మేరకు కొనసాగాలని, అన్నింటిని తీసుకొచ్చి ఎమ్మెల్యేకు చెడ్డపేరు చూడతామంటే ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇదొక అలవాటు అయిపోయిందని, పార్టీలో, కూటమిలో ఎవరు తప్పు చేసినా స్థానిక ఎమ్మెల్యేకు చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. చెడ్డపేరు రాకుండా కూటమి ప్రభుత్వంలో ఉన్న ప్రతిఒక్కరూ సమన్వయంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, కూటమి ప్రభుత్వం లక్ష్యాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. ఎవరైనా ఆస్పత్రులకు వెళ్లినా ఖర్చు పెట్టి ఉంటే వారందరికి సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేలా చేస్తామన్నారు. ఖర్చు పెట్టిన మొత్తం ఇవ్వలేకపోయినా 50%వరకు ఇస్తున్నారన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

# ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రోన్ వర్క్ షాప్





**-పల్నాడు ప్రాంతంలో మొదటి సారి డ్రోన్ వర్క్ షాప్**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** స్థానిక కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం పల్నాడు జిల్లాలోనే మొట్ట మొదటిసారిగా ఇండియన్ డ్రోన్ అకాడమీ వారిచే డ్రోన్ వర్క్ షాప్ నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు అన్నారు. ఈ డ్రోన్ వర్క్ షాప్ కు రిసోర్స్ పర్సన్ గా ఇండియన్ డ్రోన్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ కే.వంశీ కృష్ణ వ్యవహరించారు. మరియు దేవ్ ఆర్ సిఈఓ, ఇండియన్ ద్రోనే అకాడమీ, సందీప్ శ్రీనివాస్, ఆపరేషనల్ హెడ్, ఇండియన్ డ్రోన్ అకాడమీ, మరియు రామకృష్ణ, డైరెక్టర్, శివలోకం ప్రాజెక్టు వారి ఈ కార్యక్రమానికి అతిథులుగా వచ్చారు. ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఈ సాంకేతిక రంగంలో డ్రోన్ ల ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. సాంకేతిక రంగంలోనే కాకుండా ప్రస్తుతం వ్యవసాయరంగలో కూడా ఈ డ్రోన్లను ఉపయోగిస్తున్నారని తెలియజేసారు. అనంతరం రిసోర్స్ పర్సన్గా వ్యవహరించిన ఇండియన్ డ్రోన్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ కె. వంశీ కృష్ణ డ్రోన్ టెక్నాలజి అంటే ఏమిటి, డ్రోన్ రెగ్యులషన్ మరియు సేఫ్టీ, డ్రోన్ ఫ్లయిట్ డెమో, ఇండస్ట్రి అప్లికేషన్స్, డ్రోన్ ఫోటోగ్రఫి, మరియు ఉద్యోగ అవకాశాల గురించి విద్యార్థులకు తెలియజేసి వారిచే డ్రోన్ లను ఎగురవేయించారు. తదానంతరం ఇండియన్ డ్రోన్ అకాడమీ సిఈఓ దేవ్ ఆర్ మాట్లాడుతూ విద్యార్థులుకు డ్రోన్లపై అవగన సదస్సు అనేది ఈ మధ్యకాలంలో చాలా పెరిగిందన్నారు. దీనికి కేవలం ఎంటర్టైన్మెంట్ వీడియొ లకే కాకుండా అన్నిరంగాలలో దీనిని ఉపయోగిస్తున్నారనే అవగాహన కూడా విద్యార్థులలో రావాలని తెలియజేశారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ లు మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక రంగంలో డ్రోన్ ల ద్వారా చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం రహదారులు, వ్యవసాయం, నిర్మాణాభివృద్ధి, విపతులలో డ్రోన్ చాలా ఉపోగపడతాయని తెలియజేసారు. ఈ సదుద్దేశ్యంతోనే ఈశ్వర్ కళాశాల పల్నాడు ప్రాంతంలోనే మొదటిసారి ఇంతవరకు ఏ కళాశాల కూడా నిర్వహించలేని డ్రోన్ వర్క్ షాప్ నిర్వహించిందన్నారు. ఈ వర్క్ షాప్ లో భాగంగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక రంగంలో డ్రోన్లు రహదారుల నిర్మాణంలో సరిహద్దుల కొలతలకు, విపత్తుల నుండి రక్షణ మరియు అటవీ ప్రాంతంలో విపత్తులనుండి నీరు ద్వారా మంటలు ఆర్పడానికి, వరద నష్టం అంచనాలకు, నేరాలు జరిగినప్పుడు క్రైమ్ సీన్ డాక్యుమెంటేషన్ కి ఇలా చాలా రంగాలలో డ్రోన్ లు విరివిగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ డ్రోన్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ కే వంశికృష్ణ, సందీప్ శ్రీనివాస్, ఆపరేషనల్ హెడ్, ఇండియన్ డ్రోన్ అకాడమీ, రామకృష్ణ, డైరెక్టర్ శివలోకం, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సచివాలయాల్లో ఆధార్ క్యాంపులు

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పౌరుల శాశ్వత గుర్తింపు ( ఆధార్) కార్డులో మార్పులు చేర్పులకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. మంగళవారం నుండి ఎంపిక చేసిన సచివాలయాల్లో పౌరుల వ్యక్తిగత ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు బయోమెట్రిక్ అప్ డేట్ లకు అవకాశం కల్పిస్తోంది. ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సత్తెనపల్లి ఎంపీడీవో బి శ్రీనివాస్ రెడ్డి, ముప్పాళ్ళ ఎంపీడీవో పిజే విలియమ్స్లు వివరించారు. గ్రామ సచివాలయాల వారీగా క్యాంపుల వివరాలు. సత్తెనపల్లి మండలంలో 22వ తేదీ నుంచి 25 వరకు కొమెర పూడి లో , 24 నుండి 25 వరకు బృగుబండ గ్రామ సచివాలయంలో, 22న కంకణాలపల్లి, 23న వెన్నాదేవి గ్రామ సచివాలయంలో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నారు. ముప్పాళ్ళ మండలంలో 22న ముప్పాళ్ళ, బొల్లవరం, 23 దమ్మాలపాడు, మాదల, 24న ఇరుకుపాలెం, రుద్రవరం, 25న చాగంటివారిపాలెం, తొండపి గ్రామాలలో క్యాంపులు నిర్వహించనున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవోలు వివరించారు.

## పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు సోమవారం ఉదయం అందజేయడం జరిగింది. చిలకలూరిపేట నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు ప్రత్తిపాటి పుల్లారావు నివాసం వద్ద చెక్కులను అందించడం జరిగింది. యడ్లపాడు మండలం గుత్తావారిపాలెం గ్రామానికి చెందిన కోమటి ధనలక్ష్మికి 75,000, కారుచోల గ్రామానికి చెందిన గొట్టం జ్యోతికి 25,000, మైదవోలు గ్రామానికి చెందిన కటికల మనస్వి కి 30,000, యడ్లపాడు గ్రామానికి చెందిన ముత్తవరపు అంజయ్య కు 87,237,చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన బొప్పుడి పద్మకు 27,020, ఉప్పలపాటి వెంకాయమ్మకు 1,25,000, వేలూరు గ్రామానికి చెందిన 15,000 చిలకలూరిపేట పట్టణానికి చెందిన తియ్యగూర చిన్నమ్మాయికి 79,265,%జూ%. వెంకట సుబ్బమ్మకు 25,000 కు సంబంధించిన చెక్కులను అందించడం జరిగింది.నియోజకవర్గంలో అనారోగ్య కారణాల వలన ఆసుపత్రిలో చేరిన ప్రతి నిరుపేద కుటుంబానికి ఈ పథకం ద్వారా సహాయం చేస్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేసారు.

# సరిహద్దులో సైనికులు.. సమాజంలో పోలీసులు

**పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో రూరల్ సీఐ శ్రీనివాసరావు**





**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** దేశ సరిహద్దుల్లో సైనికులు, సమాజంలో పోలీసులు అవిశ్రాంతంగా ప్రజల శాంతిభద్రతల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నారని, ఈ విధి నిర్వహణలో అమరులైన పోలీసువీరులందరికీ అశ్రునివాళి అర్పిస్తున్నామని రూరల్ సీఐ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం "పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ" కార్యక్రమాలలో భాగంగా పరివర్తనలో అన్నదానం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన అమరవీరుల వారోత్సవాల గురించి వివరించారు. పరివర్తనలో ఉన్న చిన్నారులతో మాట్లాడారు. విద్యాబుద్ధులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.అమీనుద్దీన్, ఏ.యస్ఐ లు,హెడ్ కానిస్టేబుల్ రవి,సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో చైల్డ్ లేబర్ స్పెషల్ డ్రైవ్




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో సోమవారం చైల్డ్ లేబర్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. డ్రైవ్లో భాగంగా లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎడ్యుకేషనల్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు వివిధ షాపింగ్ మాల్స్ మరియు హెూటల్ రెస్టారెంట్స్ పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైల్డ్ లేబర్ అధికారి విష్ణు మాట్లాడుతూ పిల్లలను పాఠశాలలకు మాన్పించడం, మైనర్లకు బలవంతంగా కాన్పు చేయడం నేరమన్నారు. మైనర్ పిల్లలను పనికి చేర్చుకునే సంస్థల యజమా నులతో పాటు తల్లిదండ్రులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాల కార్మికుల ప్రొడక్షన్ అధికారి సౌరిరాజు, నీడ్స్ డైరెక్టర్ ప్రేమానందం మరియు కో ఆర్డినేటర్ శ్యాంపాల్, సోషల్ కమ్యూనిటీ వర్కర్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు రుణాలను అందించి ఆదుకోవాలి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** భారీ వర్షాలతో నష్టపోయిన కవులు రైతులను ప్రభుత్వం రుణాలు ఇచ్చి ఆదుకోవాలని రైతు సంఘం కార్యదర్శి దర్శి చేశారా పేర్కొన్నారు. మండల కేంద్రమైన పెదకూరపాడులో సోమవారం స్థానిక తహశీల్దార్కు కౌలు రైతులకు రుణాలను అందించాలని కౌలు రైతు సంఘం కార్యదర్శి దర్శి చేశారా ఆధ్వర్యంలో రైతులతో వెళ్లి వింత పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దర్శి శేషారావు మాట్లాడుతూ భారీ వర్షాలతో పంటలను నష్టపోయిన కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని, పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ ప్రతినిధులు మస్తాన్ రావు, నరేంద్ర, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సోమవారం ఉదయం పర్యట ించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు .ఎప్పటికి అప్పుడు చెత్తను తీసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వర్షాలకు రోడ్లపై మురుగు నీరు రాకుండా తగిన జాగర్తలు పాటించాలని ఆదేశించారు. ఆయన వెంట జనసేన పార్టీ నరసరావుపేట ఇంచార్జి సయ్యద్ జిలాని వున్నారు.

## డీలర్లకు అవగాహన సదస్సు



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లకు సోమవారం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి డి.పాప కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల ఏడిఏ పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ స్టాక్ రిజిస్టర్ ఫామ్ ఎన్ , బిల్లు పుస్తకాలకు ఫామ్ ఎంలను మాత్రమే ఉపయోగించాలని, ఫామ్ జీరో లను తమ లైసెన్సు లలో నమోదు చేయించుకోవాలని, అమ్మకపు బిల్లులపై రైతుల సంతకాలు తీసుకోవాలని, డీలర్లు అందరూ తమ లైసెన్స్లు గడువు ముగిసేలోపే రెన్యువల్ చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఒక్క డీలర్ కూడా ఈ విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల చట్టాల గురించి పూర్తిగా తెలుసుకొని ఉండాలని తెలియజేశారు. అనంతరం పురుగుమందులు , ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల ఏ డిఏ బి.శ్రీకృష్ణదేవరాయలు, తెదేపా రాష్ట్ర బీసీ నాయకుడు అక్కినపల్లి బాలయ్య, డీలర్లు పాల్గొన్నారు.

## మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు విశ్వేశ్వరరావుకు మాతృవియోగం

**-భౌతికయాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు**



**నరసరావుపేట, నరసరావుపేట :** మేజర్ న్యూస్ నరసరావుపేట మండలం దొండపాడు గ్రామానికి చెందిన తెలుగు దేశం మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరసరావు మాతృమూర్తి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సోమవారం భౌతికాయాన్ని సందర్శించి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అంత్యక్రియలు మంగళవారం జరుగుతాయని బండారుపల్లి విశ్వేశ్వరరావు తెలియజేశారు. ఆయన వెంట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## ఆధార్ ప్రత్యేక క్యాంపులు



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలో ఈనెల 22 నుండి 25వ తారీకు వరకు సచివాలయాలలో ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి తెలిపారు. 22 తేదీన ఉప్పలపాడు, జంగాలపల్లి, 23వ తేదీన, కంభంపాడు, తలార్లపల్లి, 24వ తేదీన పమిడిపాడు, ములకలూర, 25వ తేదీన పమిడిపాడు, పువ్వాడ. ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

## పాటిబండ్ల హైస్కూల్లో ఉచిత కంటి వైద్య పరీక్షలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని పాటిబండ్ల ఆర్.సి.యం హైస్కూలులో సోమవారం జిల్లా అంధత్వ నివారణ పల్నాడు జిల్లా వారి ఆధ్వర్యంలో డాక్టర్ .పి.వి.డి శివ రామారావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అత్తులూరు వారి సమక్షంలో కంటి పరీక్షలను నిర్వహించారు. 165 మంది విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా నలుగురు విద్యార్థులు "దృష్టిలోపం: ఉన్నట్లు నిర్ధారించారు. వారికి ఉచితంగా కండ్లజోళ్ళు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పదిమంది విద్యార్థులకు చిన్న నేత్ర వ్యాధులకు చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్. విజయ కుమారి, ఉపాధ్యాయులు నాగభూషణ్ రెడ్డి, ఏఎన్ఎం. నూర్జహాన్ ఆశా వర్కర్లు రమీజా, మల్లేశ్వరి, సుజాత, పద్మావతి సేవలందించారు.

## పేదలకు సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉంటుంది




**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పేదలకు సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని మిగిలిన ఆహారాన్ని వృధా కాకుండా జన చైతన్య సమితి బృందం పేదలకు పెడుతూ వారి ఆకలి తీరుస్తున్నారని బుచ్చయ్య పాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు అన్నారు. పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లురు బేడబుడగ జంగాల కాలనీలో సోమవారం జన చైతన్య సమితి ఆధ్వర్యంలో మండలంలోని జలాలపురం గ్రామానికి చెందిన రాగి గోవర్ధన్ రెడ్డి, ఉమాదేవి వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన పెళ్లి విందులో 200 మందికి భోజనం మిగిలిపోవడంతో పెండ్లి కుమారుడు తండ్రి శ్రీనివాస్ రెడ్డి జన చైతన్య సమితి ప్రతినిధులకు విషయాన్ని తెలిపారు. ఈమిగిలిపోయిన ఆహారాన్ని వృధా చేయకుండా పెదకూరపాడు మండలంలోని 75 త్యాళ్ళూరు బుడిగి జంగాల కాలనీవాసులకు సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని,కోటి విద్యలు కూటి కొరకేనని ఏఫంక్షన్ లో ఆహారం మిగిలిన వృధా చేయకూడదని అన్నారు. ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,షేక్ ఖలీల్, గూడెం పెద్ద కిన్నెర అచ్చయ్య, అంజయ్య, వీర్లంక తదితరులు ఉన్నారు.

# కేంద్ర హోం మంత్రితో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ

- **ఏపీలో నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్ యు) క్యాంపస్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**
- **బుడగ జంగాలకు సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి అవకాశాలతో సహా వారి సామాజిక, ఆర్థిక అవసరాలను తీర్చడానికి సమగ్ర విధానాన్ని రూపొందించాలని కోరిన లావు**
- **సానుకూలంగా స్పందించిన అమిత్ షా**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సోమవారం ఢిల్లీలో నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఎంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖపట్నం లేదా అమరావతిలో ఎక్కడైనా నేషనల్ ఫొరెన్సిక్ సైన్స్ క్యాంపస్ను ఏర్పాటు చేయాలని అమిత్ షాను ఎంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు కోరారు. భారత ప్రభుత్వం 2020 చట్టం 32 ద్వారా స్థాపించబడి జాతీయ ప్రాముఖ్యత కలిగిన నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీ క్యాంపస్ లు వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటయ్యాయయని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కూడా ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థకు నిలయంగా మారడం సముచితమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దృష్టికి టిడిపిపి నేత శ్రీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తీసుకొచ్చారు. దురదృష్టవశాత్తూ 2014లో అశాస్త్రీయ విభజనతో తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్ అనేక కేంద్ర సంస్థలను కోల్పోయిందని అమిత్ షా దృష్టికి తీసుకు వచ్చారు. కాస్మోపాలిటన్ స్వభావంతో పాటు అభివృద్ధి చెందిన మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని ప్రధాన నగరాలలో ఒకటైన విశాఖపట్నం కూడా ఎన్ఎఫ్ఎస్ యు క్యాంపస్ కి ఆతిథ్యం ఇవ్వడానికి అన్ని విధాలా అనుకూలంగా ఉందన్నారు. విశాఖపట్నం నగరం యొక్క వ్యూహాత్మక స్థానం, దాని పారిశ్రామిక అభివృద్ధి , దాని కనెక్టివిటీ ల నేపథ్యంలో ఈ ప్రసిద్ధ సంస్థను నెలకొల్పేందుకు అనువైన ప్రదేశమని తెలిపారు. అంతేకాకుండా అమరావతిని ప్రజా రాజధానిగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అక్కడ పుష్కలమైన భూ లభ్యతతో పాటు మరో ప్రధాన నగరమైన విజయవాడకు దగ్గరగా అమరావతి ఉందని అందుకే ఎన్ఎఫ్ఎస్ యు క్యాంపస్ ఏర్పాటుకు అమరావతి కూడా అనువైన ప్రాంతమని అమిత్ షా దృష్టికి ఎంపి లావు తీసుకు వచ్చారు. విశాఖపట్నం, అమరావతి రెండింటికీ ఉన్న అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఈ రెండు నగరాల్లో ఎక్కడైనా ఒకచోట నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ క్యాంపస్ ను మంజూరు చేయాలని కోరారు. ఇది రాష్ట్ర ఫోరెన్సిక్ సామర్థ్యాలను బలోపేతం చేయడమే కాకుండా ఈ ప్రాంతంలో విద్యావకాశాలను, అభివృద్ధి అవకాశా లను మరింత పెంచుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న బేడా (బుడగ) జంగం సామాజిక వర్గానికి సంబంధించిన అత్యవసర దీర్ఘకాలిక సమస్యను అమిత్ షాదృష్టికి తీసుకొచ్చారు. ఏపీ రాష్ట్ర సాంస్కృతిక, సామాజిక నిర్మాణంలో ప్రత్యేకమైన సమగ్రమైన పాత్ర పోషిస్తున్న ఈ సమాజం వారి సామాజిక, ఆర్థిక, జీవనోపాధి పరిస్థితులకు సంబంధించి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అమిత్ షాకు ఎంపీ లావు వివరించారు. బేడా (బుడగ) జంగం సామాజికవర్గం వారి సాంప్రదాయ వృత్తులు, ఆచారాలకు గుర్తింపు పొందిందని అయినప్పటికీ వారిని తగిన సంక్షేమ చర్యలు , ప్రభుత్వ పథకాలలో చేర్చకపోవడంతో సతమతమవు తున్నారని తెలిపారు. బుడగ జంగాల వారి గుర్తింపు, జీవనోపాధి, సమగ్ర అభివృద్ధికి సంబంధించిన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించలేదని, ఇది సమాజంలోని అనేక కుటుంబాలకు నిరంతర కష్టాలకు దారితీసిందని అన్నారు. ప్రస్తుతం వారు తమ కుల ధృవీకరణ పత్రాల కోసం కూడా సరిగ్గా దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని, వారికి సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి అవకాశాలతో సహా వారి సామాజిక, ఆర్థిక అవసరాలను తీర్చడానికి సమగ్ర విధానాన్ని రూపొందించడం చాలా ముఖ్యమని అమిత్ షా కి తెలిపారు. రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కేటగిరీలో సరైన గుర్తింపు కోసం వారి డిమాండ్ లను ప్రాధాన్య ప్రాతిపదికన పరిశీలించాలని ఇది వారి సామాజిక న్యాయం నిర్ధారించడానికి ఎంతగానో సహాయపడుతుందని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాకు ఎంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు వివరించారు.

## గ్రామసభల్లో భూరి సర్వే సమస్యలు పరిష్కారం : తహశీల్దార్

**మాచవరం, మేజర్ న్యూస్ :** రెవెన్యూ గ్రామసభల ద్వారా భూరి సర్వే పై తమ సమస్యలు ఏమైనా ఉంటే గ్రామ సభ ద్వారా పరిష్కరించవచ్చునని మండల తాసిల్దార్ క్షమారాణి అన్నారు మాచవరం మండలం మోర్జంపాడు గ్రామ సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి పది రకాల అర్జీలు అందాయన్నారు. వాటిని వెంటనే సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరిస్తామన్నాడు ఈ కార్యక్రమంలో గడిపూడి సైదయ్య, మారం బ్రహ్మారెడ్డి, దున్న చెన్నై చౌదరి, మండలసర్వేర్ సాల్మన్ రాజు విఆర్వోలు లోకేష్, వీఆర్ఏలు రెవిన్యూ సిబ్బంది సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# క్రీడా పోటీల్లో రాణిస్తున్న గుడ్ షేపర్డ్ విద్యార్థులు





**వినుకొండ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా కోకో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గుంటూరు టి జె పి ఎస్ కళాశాలలో అండర్ 18 కేటగిరీలో జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించారు. గుడ్ షెఫర్డ్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ముగ్గురి ఎంపికయ్యారు. విష్ణువర్ధన్, నాగరాజు, మని కంటలు ఎంపికయ్యారు. ఇటీవల శుక్రవారం నరసరావుపేట లో సాఫ్ట్ బాల్ ఎంపికలు నిర్వహించారు. అండర్ 14 విభాగంలో మోహన్ గోపి, రాకేష్, రామ కోటేశ్వరరావు ఎంపికయ్యారు. షటిల్ బ్యాడ్మింటన్ ఎంపికలు నరసరావుపేటలో నిర్వహించారు వాటిలో కమల్ కుమార్ పాల్గొని తృతీయ స్థానం సాధించి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఇటీవల కారంపూడిలో కోకో అండర్ 14 విభాగంలో జిల్లా ఎంపికలు నిర్వహించారు. వాటిలో ఆంజనేయ నాయక్, నాగవేణి ఎంపికయ్యారు. ఇటీవల గుంటూరు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తాయి పోటీలలో పాల్గొని (జూనియర్స్ విభాగంలో) అమీర్ సాయి విద్యార్థి పాల్గొని ప్రతిభ చూపించి, అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికై కర్నూలు జిల్లాలో నంద్యాలలో నిర్వహించిన జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొని ప్రతిభ చూపించి జట్టు తృతీయ స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. క్రీడాకారులు సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకొని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి జి లక్ష్మీ సునీత అభినందన సభ ఏర్పాటు చేశారు. తను మాట్లాడుతూ మా పాఠశాలలో అద్భుతమైనటువంటి క్రీడా మైదానం కలిగి ఉన్నదని ఉత్తమ శిక్షకులు ఉన్నారని తెలియజేశారు అంతేకాకుండా మట్టిలో మాణిక్యాలు ఎందరో ఉన్నారని వారిని వెలికి తీసి సాధన చేస్తున్నామని ఆ క్రమంలోనే ప్రతి సంవత్సరం అటు చదువులలోనూ ఇటు క్రీడలలోనూ అద్భుతమైనటువంటి విజయాలు సాధిస్తున్నామని తెలియజేశారు. వినుకొండ నియోజకవర్గంలో జాతీయ ప్రమాణాలతో కూడినటువంటి క్రీడా మైదానాలు కలిగిన ఏకైక స్కూలు ఒక్క గుడ్ షెఫర్డ్ స్కూల్ మాత్రమే అని తెలియజేశారు. బాలురనే కాకుండా బాలికలను కూడా అన్ని క్రీడలలో పాల్గొనే లాగా తర్ఫీదు ఇస్తున్నామని తెలియజేశారు. మా విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో దాదాపు 35 మంది విద్యార్థులు ఆడారని, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయి లో ఆడుతూ ఉన్నారని, ఇటీవల జాతీయ స్థాయి పోటీలలో కూడా మా విద్యార్థి పాల్గొని తృతీయ బహుమతి సాధించడం హర్షినియం అని తెలియజేశారు. మా విద్యార్థి విద్యార్థి అమీర్ సాయి ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు జిల్లాలో జాతీయ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు నిర్వహిస్తే ఆ క్రీడల్లో పాల్గొని మూడవ బహుమతిని సాధించడాని తెలిపారు. ఈ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ జి ఇన్నా రెడ్డి , మంజుల రెడ్డి మరియు కిరణ్ కుమార్ రెడ్డి అమెరికాలో ఉన్నప్పటికీ విద్యార్థులు క్రీడలలో సాధిస్తున్నటువంటి విజయాలను గమనిస్తూ వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. బాలికలను కూడా ప్రోత్సహిస్తూన్నం అని తెలిపారు. కావున వివిధ క్రీడాంశాలలో అనేకమంది క్రీడాకారులు మా పాఠశాల నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో క్రీడలలో రాణిస్తున్నారన్నారు. ఆల్ రౌండ్ డెవలప్మెంట్ భాగంలో మా విద్యార్థులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తు న్నామని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు అజీమ్, వెంకట్, కొండలు తిరుపతమ్మ లను ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి




- క్యాబినెట్ సబ్ కమిటీని నియమించాలి
- ఏపీజిఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు మెడికల్ కాలేజ్ వద్ద ఉన్న గల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యోగుల ,ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చొరవ చూపి ఉద్యోగుల సమస్యలపైన క్యాబినెట్ సబ్ కమిటీని నియమించాలని, ఉద్యోగులకు రావలసిన బకాయిలను, జిపిఎఫ్ బకాయిలు, సరెండర్ లీవ్ బిల్లులు, ఏపీజీఎల్ఐ బకాయిలు తక్షణమే చెల్లించే విధముగా చర్యలు తీసుకోవాలని , చాంద్ భాషా కోరారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు క్యాబినెట్ సబ్ కమిటీని కోరారు. దానిలో ఐ ఆర్, డిఏ, పిఆర్సి 12వ వేత సవరణ సంఘం తదితర అంశాలపై చర్చించాలన్నారు. ఇందుకు తగ్గట్లు క్యాబినెట్ సబ్ కమిటీని నియమించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా పేర్కొన్నారు. వీటితో పాటు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్ లు , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం గురించి కూడా చర్చించి నిర్ణయం తీసుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా , జిల్లా కార్యదర్శి కే వి యస్ శివారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లాషాఖాదిరి అధ్యక్షులు జిల్లా సంయుక్త కార్యదర్శి మణికంఠ, నగర శాఖ సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, నగర శాఖ కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలవద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భమంగ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 43 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని జిల్లాలోని పోలీసు అధికారులకు ఎస్పీ కంచి శ్రీనివాససరావు సూచించారు. పిడుగురాళ్ల పట్టణం అడితి సెంటర్ కు చెందిన వహబ్ కుమారుడు అయిన వసీమ్ అక్రమ్ మరియు కోడలికి మనస్పర్ధలు వచ్చి విడాకులు తీసుకొనుటకు ప్రభుత్వ ఖ్వాజి అయిన షేక్ రిజ్వాన్ ద్వారా డైవర్స్ సర్టిఫికెట్ పొందినట్లు అయితే సదరు సర్టిఫికెట్ ఇవ్వడం కొరకు లక్ష ఇరవై వేల రూపాయలు ప్రభుత్వ ఖాజీ అయిన రిజ్వాన్ తీసుకొని నకిలీ విడాకుల సర్టిఫికెట్ ఇచ్చినట్లు అందుకుగాను వారిని నమ్మించి మోసం చేసిన ప్రభుత్వ ఖాజీ పై చర్య తీసుకోవాలని ఫిర్యాదుచేశారు. చిలకలూరిపేట పట్టణానికి చెందిన మాఖం సందీప్ తన పెద్దమ్మ ఆయన బిందు మాధవికి పిల్లలు లేనందున తన పెద్దమ్మ బాగోగులు తీసుకున్నందుకు గాను చిలకలూరిపేట పట్టణంలో గల మూడు సెంట్లు ఖాళీ స్థలమును తన పేరున వీలునామా రాయడం జరిగింది. అయితే చెరుకుపల్లి రామ్మోహన్ రావు రెండవ కుమారుడు అయిన చెరుకుపల్లి సృజన్ దేవ్ తప్పుడు డాక్యుమెంట్లతో సృజన దేవ్ భార్య మాధురి తమ్ముడు కనకం శ్రీనివాస్ కు విక్రయించినట్లు కావున తనకు న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేశారు. నరసరావుపేట శ్రీనివాస నగర్ కు చెందిన షేక్ సైదా, అతని చెల్లెలు అయిన షేక్ షంషాద్, షేక్ మహబూబ్ బాషా మరియు శ్రీలక్ష్మి అనే వారి వద్ద తుళ్లూరు నారయ్య అను వ్యక్తి పరిచయమై వారి పిల్లలకు కాంట్రాక్ట్ బేసిక్ పై గాని, పర్మినెంట్ ఉద్యోగాలు కానీ ఇప్పిస్తానని నమ్మ పలికి సుమారు 20 లక్షల రూపాయలు తీసుకొని ఎలాంటి ఉద్యోగాలు కానీ, సమాధానం కానీ చెప్పుటలేదు. నలుగురు ఫిర్యాదులు డబ్బులు తీసుకునిన తుళ్లూరు నారయ్య నివాసం వద్దకు వెళ్లి డబ్బులు అడగగా మీపై ఎస్సీ ఎస్టీ కేసు పెడతానని బెదిరించినట్లు అందుకుగాను వారికి న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేశారు. క్రోసూరు మండలం నాగవరం గ్రామానికి చెందిన తన్నీరు తాతారావు మరియు ఆవుల శ్రీను అను ఇద్దరు కలిసి తన గ్రామంలోని సచివాలయం కట్టడానికి ఒప్పుకున్నట్లు అందులో భాగంగా 500 సిమెంట్ బస్తాలను తెప్పించగా అందులోని 200 సిమెంట్ బస్తాలు పోయినప్పటికీ సదరు బస్తాల డబ్బులు కావాలని ఆవుల శ్రీను ఫిర్యాదు ని మరియు అతని కుటుంబాన్ని హింసిస్తున్న విషయంపైన ఫిర్యాదు చేయడం జరిగింది. దాచేపల్లి గ్రామానికి చెందిన లంకె అజయ్ కుమార్ కొద్ది నెలలుగా ట్రేడింగ్ యాప్ ద్వారా విదుదల ద్వారా ఐదు లక్షల అరవై నాలుగు వేల రూపాయలను పెట్టుబడులు పెట్టినట్లు మొదట ఎక్కువ లాభం వచ్చినట్లుగా చూపగా డబ్బులు విత్ డ్రా చేసుకుందామని చూడగా అలా చేయాలంటే అదనంగా రెండు లక్షలు కట్టాలని డిమాండ్ చేసినారు అనుమానం వచ్చిన ఫిర్యాదు సైబర్ క్రైమ్ వారికి ఫిర్యాదు చేయగా అకౌంట్ లో డబ్బులు హోల్డ్ లో పెట్టినట్లు కావున ఫిర్యాది మోసపోయానని తెలుసుకొని న్యాయం చెయ్యాలని కోరుతూ అర్జీ ఇచ్చారు.

# ఘనంగా ప్రారంభమైన కాశ్మీరీ యువ సమ్మేళనం




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో భారత ప్రభుత్వము, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర, గుంటూరు ఆధ్వర్యంలో ఆదివారం నుంచి 6 రోజుల పాటు జరుగు నాలుగవ కాశ్మీర్ యూత్ ఎక్స్చేంజ్ కార్యక్రమం లో డా. వేణుగోపాలరెడ్డి సెమినార్ హాల్ లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కాశ్మీర్‌లోని 6 జిల్లాలైన పుల్వామా, బుడ్గామ్, శ్రీనగర్, కుప్వారా, బారాముల్లా మరియు అనంతనాగ్ నుంచి మొత్తం 132 మంది యువతి యువకులు హాజరైయ్యారు. ఈ సందరంభముగా నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ ప్రసాద్ దాస్ మాట్లాడుతూ దేశ వ్యాప్తముగా ఎన్నిక చేయబడిన నెహ్రూ యువకేంద్రాలలో గత మూడు సంవత్సరాలుగా కాశ్మీరీ యువ సమ్మేళనం కార్యక్రమం నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, కాశ్మీర్ యువకులలో జాతీయ ఐక్యత మరియు సమగ్రతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నదని అలాగే కాశ్మీరీ యువతకు ఇక్కడ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు సహా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి యువ సమ్మేళనంలో వివరిస్తారని అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే గంగాధరావు మాట్లాడుతూ మన దేశం లో యువత ఎక్కువగా ఉన్నారని, జాతీయ ఐక్యత, సమగ్రత, శాంతి ప్రతిపాదకులుగా యువతి యువకులు వ్యవహరించేలా అవగాహన కల్పించడం అలాగే దేశంలోని సాంస్కృతిక, పారిశ్రామిక, చారిత్రక, పర్యాటక విద్యాపరమైన ప్రముఖ ప్రదేశాలను సందర్శించేందుకు అవకాశం యువ సమ్మేళనం వలన కలుగుతుంది అని అన్నారు. గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ వివిధ అంశాలపై కార్యశాలలు అలాగే రెండు రోజుల క్షేత్ర స్థాయి సందర్శనలతో కార్యక్రమం జరగనుంది అని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి ప్రతి శాఖనుంచి సహకారంతో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ కె రత్న షీలా మణి, రెక్టర్, ప్రొఫెసర్ జి సింహ చలం, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ దివ్యతేజో మూర్తి, కోఆర్డినేటర్, ఎన్ ఎస్ ఎస్, ప్రొఫెసర్ ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవి కుమార్, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి వి విజయ లక్ష్మి, నెహ్రూ యువ కేంద్ర వైజాగ్ జిల్లా యువ అధికారి జి మహేశ్వరరావు గౌరవ అతిధులగ హాజరై ప్రసంగించగా, కామన్ మాన్ సురేష్ గుప్త ప్లాస్టిక్ వినియోగంపై నియంత్రణ గురించి వివరించారు. ఈ సందర్భంగా సి బి సి, డి ఆర్ డి ఏ, మెప్మా డిపార్ట్మెంట్ తరుపున స్టాల్స్ ఏర్పాటు చేస్సారు. కార్యక్రమం లో కాశ్మీరీ యువత సాంస్కృతిక ప్రదర్శనతో సందడి చేశారు.

## నేటి నుంచి సామూహిక ఎలుకల నిర్మూలన



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మండల వ్యవసాయ అధికారిని సుగుణ బేగం షేక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా బ్రోమోడయోలిన్ మందును వంద శాతం రాయితీపై సరఫరా చేయడం జరుగుతుంది అన్నారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## సీతయ్య మృతదేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని పామిడిమర్రు గ్రామానికి చెందిన గాలం సీతయ్య ఆదివారం పిడుగు పాటుకు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ అస్పత్రిలోని మార్చురిలో వున్నా సీతయ్య మృతదేహాన్ని సోమవారం సందర్శించారు. కుటుంబ సభ్యులను కలుసుకొని వారితో మాట్లాడి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## విశ్వేశ్వరరావు తల్లి మృతికి జిలాని నివాళి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు తల్లి మృతిచెందారు. విషయం తెలుసుకున్న నరసరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి సయ్యద్ జిలాని సోమవారం మండలంలోని దొండపాడు గ్రామంలో విశ్వేశ్వరరావు మాతృమూర్తి భౌతికాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అయన వెంట జనసేన పార్టీ నాయకులు వున్నారు.

## ప్రొటోకాల్ ఉల్లంఘనపై కలెక్టర్‌కు జెడ్పిటిసి ఫిర్యాదు



**మాచవరం , మేజర్ న్యూస్ :** ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులను ఈ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని జెడ్పిటిసి శివ యాదవ్ అన్నారు. సోమవారం నరసరావుపేట పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా జడ్పిటిసి శివ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ కార్యక్రమాలకు మాకు ఆహ్వానం అందడం లేదని అభివృద్ధి శిలాఫలకాలపై మా పేర్లు వేయడం లేదని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధుల మైన మాకు అవమానం జరుగుతుందని ఇది మాకు జరిగే అవమానంతో పాటు మమ్మల్ని ఎన్నుకున్న ప్రజలకు కూడా అవమానం జరిగిందన్నారు .ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎటువంటి కార్యక్రమాలకు ప్రోటోకాల్ లేకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని వారి ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రోటోకాల్ పాటించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని మా హక్కులను గౌరవించి కాపాడాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు ప్రజా ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.

## కోటయ్యకు ప్రజాసంఘాల ఘన నివళి



**మాచర్ల మేజర్ న్యూస్:** తన కొన ఊపిరి వరకు పీడిత ప్రజల పక్షాన నిలబడి పోరాడి అమరుడైన కామ్రేడ్ బరిసె కోటయ్యకు ప్రజా సంఘాలు ఘనమైన నివాళి అర్పించాయి. దుర్గి మండలంలోని అడిగోప్పల గ్రామంలో విప్లవ రాజకీయాల ప్రేమికుడైన కామ్రేడ్ బరిసె కోటయ్య తన చివరి శ్వాస వరకు పీడిత ప్రజల పక్షాన నిలబడి దోపిడీ వర్గాలకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి ఇటీవల తీవ్ర అనారోగ్యంతో అమరుడయ్యాడు. ఆయనను స్మరించుకుంటూ సోమవారం అడిగోప్పల గ్రామంలో సంతాప సభ ఏర్పాటు చేసి ప్రజాసంఘాల నాయకులు ప్రసంగించి ఆయనకు ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కే.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా పిడిఎం సీనియర్ నాయకులు నల్లపాటి రామారావు,జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, కేఎన్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే కృష్ణ, ఎంసిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పోలేపల్లి అబ్రహాంలింకన్, జిల్లా అధ్యక్షులు ఓర్సుకృష్ణ, పౌరహక్కుల సంఘంజిల్లా నాయకులు వినుకొండ పేరయ్య,శిఖినం చిన్న,పీకేఎస్ జిల్లా నాయకులు కంబాల ఏడుకొండలు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు వి.కోటనాయక్, సామాజిక కార్యకర్తలు షేక్ గఫూర్,అరుణ, పిడిఎం నాయకులు రామకృష్ణ, బీసీ సంఘం నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నేటి నుంచి సచివాలయాల్లో ఆధార్ క్యాంపులు

**మాచవరం, మేజర్ న్యూస్ :** పౌరుల శాశ్వత గుర్తింపు ( ఆధార్) కార్డులో మార్పులు చేర్పులకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. మంగళవారం నుండి ఎంపిక చేసిన సచివాలయాల్లో పౌరుల వ్యక్తిగత ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు బయోమెట్రిక్ అప్ డేట్ లకు అవకాశం కల్పిస్తోంది. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మాచవరంఎంపీడీవో పి.శ్రీనివాసరావు అన్నారు.

